# క్షమాపణ

సురేష్ ఒక యువక విద్యార్థి ఫస్టియర్ చదువుతూ హోటల్లో భోజనంచేస్తూ లాడ్జిలోఉంటూ తక్కిన సహచరులతో కూడా కలిసి తిరుగుతూ తన కాలాన్నీ—చదువుని కూడా వ్యర్థం చేసుకుంటూ ఉంటాడు—అనేక మంది కాలేజీ గర్ల్స్‌తో లేఖలవల్ల పరిచయం చేసుకుంటూ ఇష్టమైనవారి వల్ల 'ఫలితం' పొందుతూ మానసతులైన కొందరివల్ల చీవాట్లు తింటూ లెక్చరర్స్‌ని లక్ష్యం చెయ్యక క్లాస్‌లకి ఎటెండ్ గాక వ్యవహరిస్తూ ఉంటాడు. సురేష్ నడత ప్రిన్సిపల్‌కి నచ్చక ఫస్టియర్‌లోనే 'డిటెన్షన్' చేశాడు. అందుకు కూడా సురేష్ మారలేదు.

ఆ కాలేజీలోనే - ఆ క్లాస్‌లోనే చదువుతూ సురేష్‌తో పరిచయంగల్గి అన్ని విషయాల్లోను తృప్తికరంగా నడుచుకుంటూన్న 'సిన్సియర్' స్టూడెంటు 'మోహన్' — సురేష్‌కి బాగుపడమని చెప్పి లాభంలేదని నిదర్శన పూర్వకంగా వాని చెడు నడతల్ని మాన్పించడాన్కి ప్రయత్నిస్తూ వుంటాడు. సురేష్ మోహన్‌ల స్నేహభావం అనివార్యంగా మారడంవల్ల సురేష్ మోహన్ని తనతో సమానంగా ప్రవర్తించేటట్లు చేయటానికి ప్రయత్నిస్తూంటాడు. కాని మోహన్ ఇది తెలుసుకొని మంచి మాటలతోనే లొంగతియ్యాలని సురేష్ చెప్పినవన్నీ చేస్తూన్నట్లు నటిస్తాడు. పాపం! సురేష్‌కేం తెలుసు-నిజంగా మోహన్ తనమాట వింటున్నాడనుకొని, ఏ విషయంలోకైనా మోహన్‌ని వెంటతీసుకొని వెళుతూండేవాడు.

తన మధురభావాలు సురేష్ హృదయంలో ప్రవేశించి వాటి కిరణ ప్రకాశంలో వాని అసహ్యభావాల్ని మాయం చేస్తాయని నమ్ముతూ ఉండేవాడు. ఇలా ఉండగా ఒకనాడు మోహన్ సురేష్‌ని సినీమాకు ఆహ్వానించేడు. సురేష్‌కి ఈ పిలుపు మొదట ఆశ్చర్యంగా కనిపించినా తనంతట తాను ఎన్నడూ ఏ విషయంలోనూ కల్గజేసుకోని 'మోహన్' ఈనాడు ఇలా తనే మొదట ఆహ్వానించటంలో గల అర్థం గ్రహించలేకపోయాడు. సురేష్ మోహన్లిద్దరూ హాల్లో కూర్చున్నారు. మోహన్ మాత్రం సురేష్‌ని పరీక్షిస్తూ కూర్చున్నాడు. 'సురేష్' కళ్ళు 'హాల్లో' 'ఫేస్ల' కన్న అతి వేగిరంగా హాలంతా వెతుకుతూ తన 'రో' లోనే కూర్చున్న అమ్మాయి మీద నిలచిపోయాయి.

శ్రీ ద్వివేదుల సోమనాథశాస్త్రి

హాల్లో అందరికళ్ళూ తెరమీదఉంటే సురేష్ కళ్ళు ఆ అమ్మాయి మీద! అందరి మనస్సులూ 'కథ' మీద ఉంటే సురేష్ మనస్సు ఆమె అందరి 'అధరాల' మీద!! అతృతా పాటల మీద ఉంటే సురేష్ ఆతృత ఆమె పై టమీద!!! సినీమాలో అందరి జిహ్వా పాటల్లోనూ మాటల్లోనూ ఉండే రసంమీద. సురేష్ జిహ్వా అనురాగరసం మీద!!! ఇదంతా సురేష్ కనిపెట్టుతూ తన ప్రయత్నం ఫలించిందని సంతోషిస్తున్నాడు.

అఖరి 'బెల్' కొట్టినా సురేష్ లేవకపోవటం చూసి మోహన్ 'చూసుకోవటం అయిందా' అని అడిగేసరికి సురేష్కి తెలివికల్గి ప్రపచ దృష్టిలో పడ్డాడు వెంటనే ఇద్దరూ లాడ్జికి నడుస్తూండగా సురేష్—

'ఆ అమ్మాయిని ఎలాగైనా'

'మళ్లీ మొదలెట్టేవు! ఒక్కమారు చూసినంతమాత్రంలో ఒకవ్యక్తి తాలూకు తత్వ కనిపెట్టగలవా! ఆమె ఎటువంటిదో, ఆమెశీలం ఎటువంటిదో తెలుసుకోకుండా ఆమెకోసం అఱ్ఱులు చాచుతున్నావు. ఆలోచించుకో,

'దీనికి మాత్రం ఎవరడ్డుపడినా లాభంలేదు' అని సురేష్ అనేటప్పటికి మోహన్ అప్పటికి పమీ అనకండా ఊరుకున్నాడు.

ఒకనాడు సురేష్ ఒంటరిగా పార్కులో విహరిస్తూ ఇంతకు పూర్వం సినీమాలో చూసిన 'అమ్మాయి'ని చూసి ఆమె దగ్గరగాపోయి ఆమె తన లేతహస్తాలతో ఆహ్వానించేసరికి ఒక పెద్ద ఆ శా న గ రం హృ ద యం లో కట్టుకొని కూర్చున్నాడు.

'మీ' పేరు

'లత' మీపేరు!

'సురేష్ మిమ్మల్ని సినీమాలో చూసినప్పటి నుండి'—

'ఓ' అవును నాకూ అలాగేవుంది.

'అ యి తే'

'కొన్నాళ్ళు ఓపికపట్టండి!

'నీ' కోసం ఏది చేయమన్నా చేస్తా

'ఆహా! అలాగా నక్కలెండి' అంటూ ఆమె వాలుచూపులతో నిష్క్రమించేసరికి మొహాన్ని చూసి గాలిమేడలు కల్పించుకునే సురేష్ ఎదురుగుండా ఇలా మాట్లాడేసరికి ఆ గాలి మేడల్ని 'కాంక్రీట్'తో కట్టడం మొదలెట్టేడు. ఆ క్షణంనుండి స్కూలుకు చదువుకు స్వస్తిచెప్పి ఆమె వెనకాలే తిరుగుతూ పరీక్షలసంగతే మరచి మరచిపోయి ఆమె 'ఫేస్' ఒక పరీక్షగా ఎంచి దానిలో నెగ్గటమే తన విధి అనుకొని, ఆమె శరీరమే ఒక 'పుస్తకంగా' భావించి ఆమె ఒక్కొక్క అవయవాన్ని ఒక్కొక్క ప్రశ్న అనుకొని పఠిస్తు విహరించటం మొదలెట్టేడు.

పరీక్షలకు రాని ఫలితంగా ప్రిన్సిపాల్ స్కూల్లో అడ్డుపెట్టవద్దని శాసించేడు. తల్లిదండ్రులంపిన సొమ్ముని జీతం కట్టకుండా వినియోగంచేసి సంవత్సరాంతంలో మళ్ళీ పంపమని వ్రాస్తే తన గుట్టు బయటపడుతుందన్న భయంతో తన పుస్తకాలు ఇంకా ఇంకా తనదగ్గరవున్నవన్ని ధనంకోసం అమ్మివేసి ఆ అమ్మాయికోసం తిరుగుతూ జీవితం కూడా గడవని స్థితిలోకి మారుతాడు.

ఇటువంటి స్థితిలో ఒకనాడు మోహన్ వచ్చి

సురేశ్ తుదకి జీవితాన్నికూడా అర్పించావే! ఆమె అనుగ్రహించిందా ?'

'లేదు.'

'అయితే ఇప్పటికైనా విరమించుకో.'

'నీవు చెప్పింది నిటమేగాని' ఇంతవరకూవచ్చి తుదకి వృధాగా పోవటం నా కిష్టంలేదు. ఈదినం కఠినంగా ఆమెకు నా హృదయం విప్పిచెబ్తాను. ఒప్పుకోకపోతే బలాత్కారిస్తాను!

'సరే! నీ యిష్టం!' అని మోహన్ ఇంటికి పోతాడు.

* * *

'లతా' నీకోసం ఎన్నిబాధలో పడ్డాను.ఇప్పటికైనా—

'ఎన్నిబాధలు పడ్డావేం?'

'లతా ఇంక లాభ్యలేదు. ఈనాడు అంటూ అంటూ దగ్గరకి వెళతాడు.

'ఆః! దూరంగా వుండు! సంసారినైనా సానినైనా ఒకలాగే చూసే నీవంటివాడు ఎన్ని బాధలు పడ్డా పాపంలేదు. ఎప్పుడో, ఏనాడో సినీమాలో చూసావని నా వెంటపడ్డావు. ఏదో రెండుమాటలాడే సరికి అనుమానించేవు. ఇంతే గాని నామనస్సు గ్రహించ గల్గేవా? ఇకనైనా కళ్లు తెరుచుకో. నేను సంసారిని. అంతేగాని నువ్విలా ఆడిస్తే అలా ఆడే ఆటబొమ్మనిగాను."

ఈ మాటలు సురేష్ విని

'ఆః! ఎంతద్రోహం! నువ్వు సంసారివా?— నా జీవితాన్ని నీళ్లు త్రాగినట్టు త్రాగి లేనిమాట లాడి ఇప్పుడు పతివ్రతా కబుర్లు చెప్తాన్న నీవు సంసారివా?

'అవును అవన్ని నీ బాగుకోసం చేసినవేగాని నీమీద వలపుచే గాదు' అవిగో నువ్వు నాకిచ్చిన వస్తువులు. అవి తీసుకొని బుద్ధితెచ్చుకో.

అది విని సురేష్ ఆగ్రహంతో ఆమెను బలాత్కారించబోతూ వుంటే 'ఆగు! ఆగు!' అని కేకలు వినేసరికి సురేష్ ఆగిపోయాడుగాని తన కళ్ల తానే నమ్మలేకపోయేడు. ఇంతవరకు తన స్నేహితునిగా మాత్రమేవున్న మోహన్ అక్కడ ప్రత్యక్షమయ్యేడు. అదిచూసి సురేష్ వెంటనే 'మోహన్ని' కౌగలించుకొని సిగ్గుతో 'క్షమాపణ' అనిమాత్రం అనగల్గేడు. మోహన్ సురేష్ని ఓదారుస్తూ—

"సురేష్ ఇందులో నీతప్పులేదు. ఇదంతా నా తప్పు. నీ వెన్నితప్పులుచేసినా నా ప్రయత్నం ఫలించినందుకు సంతోషిస్తున్నాను." అప్పుడు నీవు సినీమాలోచూసిన 'అమ్మాయి' ఆనాడు పార్కులో నీతో మాట్లాడిన 'లత' ఈనాడు నిన్ను తూలనాడిన 'లత' ఎవరో కాదు. నా ప్రోత్సాహంచేత నీ మేలుకోసం నటించిన నా 'భార్య' అవిగో నీ వస్తువులు. ఇది నీవు పైవారికి ధనంకోసం అమ్మినప్పుడు నీకు తెలియకుండా సేకరించినవి. అవిగో నీ జీవితాన్ని ఎత్తుపల్లాలు లేకుండా నడిపించే పవిత్రమైన పుస్తకాలు. అవి తీసుకొని చదువుకోసం త్యాగంచెయ్యి" అని సురేష్ని ఇంటికి పంపివేసేడు.

ఈమాటలు సురేష్హృదయంలో హద్దుకొని వాని అసభ్య భావాల్ని మధురభావాలుగా మార్చివేసేయి.